క్లుప్తంగా

జీవనోపాధి మెరుగుపర్చుకోవాలి

సి.బెళగల్: మండలంలోని పొదుపు మహిళలు బ్యాంకుల ద్వారా పొందిన రుణాలను సద్విని యోగం చేసుకుని జీవనోపాధి మెరుగుపర్చుకో వాలని మండల వైకేపీ ఏపీఎం వెంకట స్వామి అన్నారు. ఆయన సోమవారం స్థానిక స్త్రీశక్తి భవ న్‌లో మహిళలతో మండల మహిళా సమైఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. మహిళలు కుటుంబ ఆర్థిక భద్రతకు పాటుపడాలని, డీఆర్‌డీఏ – వైకేపీ ద్వారా పొందే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న వ్యాపారాలు చేసుకుం టూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న అధికారులు

సి.బెళగల్: మండలంలోని ఇనగండ్ల గ్రామం లో రైతు శ్రీ కృష్ణదేవరాయులు (రాయల) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో సోమ వారం బాధిత కుటుంబాన్ని మండల అధికా రులు పరామర్శించారు. తహసీల్దార్ శేషఫణి, మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్, గ్రామ అధికారులతో కలిసి మృతుడి భార్య రం గమ్మ, కుమారుడు మహేష్‌ను పరామర్శిం చారు. రైతు ఆత్మహత్యకు గల కారణాలను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. అలాగే గ్రామస్తులను విచారించి రాయల్ గ్రామంలో చేసిన అప్పు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీఆర్వో తిరుపాల్, ఎంపీఈ ఓలు ఈశ్వర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలల ఆకస్మిక తనిఖీ


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పీఓ రవీంద్రారెడ్డి

పాణ్యం: నెరవాడమెట్ట సమీపంలోని బాలికల గురుకుల పాఠశాల, మినీ గురుకులంను సోమవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ బి.రవీంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని డిజిటల్ క్లాస్ రూంలో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యా యులు అంకిత భావంతో పనిచేయాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు. మరుగుదొడ్ల నిర్వహణ, రన్నింగ్ వాటర్, వసతిగృహంలో లోపాలను గమనించి అస హనం వ్యక్తం చేశారు. డార్మిటరీలో దోమలు రాకుండా విండోమెష్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ నిర్మాణానికి డైరెక్టర్‌కు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు.

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

గడివేముల: ప్రభుత్వం మండల పరిధిలోని సచి వాలయాలలో ఏర్పాటు చేస్తున్న ఆధార్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శివ మల్లేశ్వరప్ప కోరారు. 22న గడివేములలో, 23 చిందుకూరు, 24 బిలకలగూడూరు, 25న మం చాలకట్ట గ్రామాల్లోని సచివాలయాల్లో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రహదారికి మరమ్మతులు


గుంతను పూడ్చుతున్న దృశ్యం

గూడూరు: పట్టణ సమీపంలో పెట్రోలు బంకు వద్ద కర్నూలు రహదారిలో పెద్ద గోతులు పడ డంతో ప్రయాణాలకు ఇబ్బందికరంగా మారిం ది. అద్దె బస్సుల యజమానుల రాష్ట్ర అధ్య క్షుడు రేమట సద్దాం స్పందించి మరమ్మతులు చేయించాడు. సోమవారం ట్రాక్టర్లతో మొరుసు తెప్పించి, జేసీబీ సహాయంతో గోతులు నిం పారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బం ది లేకుండా అయింది.

కొత్తూరులో వీఐపీల దర్శనం

పాణ్యం : కొత్తూరులో వెలసిన శ్రీవల్లి సుబ్రమ ణ్యేశ్వస్వామిని సోమవారం వీఐపీలు దర్శించు కున్నారు. కర్నూలు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి, ఆయన సతిమణి పద్మావతి స్వామి వారికి ప్రత్యే క పూజలు చేశారు. నంద్యాల డీఎస్పీ మహేశ్వ రరెడ్డి కుటుంబ సమేతంగా పూజలు జరిపించు కున్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాట సాని రామి రెడ్డి కుమారుడు కాటసాని ఓబుల్‌రెడ్డి స్వామి వారికి పంచామృత పూజలు చేయించారు.

కేసు నమోదు

గడివేముల: మండల పరిధిలోని కొరటమద్ది బత్తుల ఆనంద్ పొలంలోకి అక్రమంగా ప్రవేశిం చిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకట సుబ్బయ్య సోమవారం తెలిపారు. ఆనం ద్ పొలంలోకి అదే గ్రామానికి చెందిన బత్తుల సాల్మన్ రాజ్, బత్తుల నాగరాజు, బత్తుల నాగరాజు ప్రవేశించి ట్రాక్టర్ తో పొలం గెట్లను చెడగొట్టినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు.

పంటల నమోదుతో తంతూలకు చెక్!

- రైతులకు వరం 'ఈ–క్రాప్'
- వాస్తవ సాగుదారులకు మేలు కలిగేలా చర్యలు
- పంటల బీమా, ఉత్పత్తుల కొనుగోళ్లకు ఇదే ఆధారం
- సెప్టెంబర్ 15 వరకు నమోదుకు అవకాశం


బిలకలగూడూరు పంట పొలంలో ఈ- క్రాప్ బుకింగ్ చేస్తున్న ఏఓ,వ్యవసాయ సిబ్బంది

గడివేముల: రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోంది. వారిని అన్ని విధాలా ఆదుకుంటోంది. సాగులో పెట్టుబడి సాయం నుంచి పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు పంట నష్టాలకు పరి హారం కూడా చెల్లిస్తోంది. ఇందుకుగాను ఈ –క్రాప్ నమోదును ఆధారంగా తీసుకుంటోంది. ఇప్పటికే మండలంలో అధికారులు పంటల నమోదు కార్య క్రమం చేపట్టారు. పంటల నమోదులో తలెత్తున్న ఇబ్బందులకు చెక్ పెడుతూ రైతు భరోసా యూని ఫైడ్ డిజిటల్ ప్లాట్‌ఫాం (ఆర్‌బీయూడీసీ)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

23వేల ఎకరాల్లో పంటల సాగు..

మండలంలో 32వేల ఎకరాల సాగు భూమి ఉం డగా, ఇందులో 23వేల ఎకరాల దాకా ఖరీఫ్ సీజ న్‌లో రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. కాగా, మండలంలో ఇప్పటికే ఈ–క్రాప్ నమోదు ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటి వరకు 1200 ఎకరాల్లో రైతులు తమ పంటలను నమోదు చేయిం చుకున్నారు. పంట నమోదుకు సెప్టెంబర్ 15 వరకు అవకాశం ఉంది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించా లన్న, మద్దతు ధర కల్పించాలన్నా ఈ క్రాప్ బుకిం గే ఆధారం. ఆయా గ్రామాల్లోని ఖరీఫ్‌లో సాగు చేసిన వివిధ రకాల పంటలను రైతుభరోసా కేం ద్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. పంట పొలాల్లోకి వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది వెళ్లి నమోదు కార్యక్రమం చేపడుతున్నారు. వ్యవసాయ సిబ్బంది ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పం ట నమోదు చేస్తున్నారు.

ఈ–క్రాప్ నమోదుతో ఎన్నో ప్రయోజనాలు..

ఈ క్రాప్ బుకింగ్‌తో ఎన్నో ప్రజయోనాలు ఉన్నా యని తెలియజేస్తూ వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. పంట నమోదు చేయించుకుంటే ఏదేని కారణంగా పంట నష్టపోతే ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం దళారుల చేతికి వెళ్లకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతా లోకి జమ అవుతుంది. అంతే కాకుండా ఏ రైతు ఏ పంట ఎంత మొత్తం లో సాగు చేశారో స్పష్టంగా తెలుస్తుంది. పంట దిగుబడులను అంచనా వేయవచ్చు. పంట మార్పిడికి అవకాశం ఉంటుంది. అలాగే మం డలంలో ఎంత విస్తీర్ణంలో సాగు భూమి ఉంది. రబీన్ సీజన్‌లో ఏఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేశారో స్పష్టంగా తెలుసుంది.

మార్కెటింగ్‌లోనూ చేయూత

మండలంలో పండించిన పంటలు రైతు వివరాలతో సహా వ్యాపారులకు ఆర్‌బీయూడీపీ ప్లాట్‌ఫామ్‌లో కన్పిస్తాయి. తద్వారా వ్యాపారులు నేరుగా రైతు లతో మాట్లాడి పంటల్ని కొనుగోలు చేయవచ్చు. ఆర్‌బీయూడీపీలోని వివరాల ఆధారంగానే రైతు లకు రాయితీలు, పరిహారాలు అందుతాయి.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం


ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలకు కచ్చి తంగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని ఇప్ప టికే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నాం. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు వివరించడంతో పాటు, వాటి వలన కలిగే లాభాలను తెలియజేస్తున్నాం. గ్రామం లో సాగు చేసిన పంటలకు వందశాతం క్రాప్ నమోదు చేసేందుకు లక్ష్యంతో పనిచేస్తున్నాం.

–ప్రియదర్శిని, వీఏఏ, గడివేముల ఆర్బీకే

మద్దతు ధర లభిస్తుంది


ఏ సీజన్‌లో ఏ పంట వేసినా ప్రతి ఏడాది ఈ క్రాప్ బుకింగ్ చేయించుకుంటున్నా. నేను పం డించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరను కల్పించడంతో ఆనందంగా ఉన్నాం. దళారీవ్యవస్థ లేకుండా దిగుబడులు అమ్ముకొని నేరుగా మా అకౌంట్లనే డబ్బులు పడతాయి. సబ్సిడీతో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు పొందటంతో పాటు, పంటల బీమాను పొందవచ్చు.

–తలారి బాలచెన్ని, రైతు, గడివేముల గ్రామం

జియో ఫెన్సింగ్ ద్వారా నమోదు


పంటల నమోదు విషయంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ఆర్‌బీయూడీపీ డిజైన్ చేయడం జరిగింది. దీంతో మండలంలోని ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ప్రతి పంటను జియోఫెన్సింగ్ ద్వారా నమోదు చేయడం జరుగుతోంది. ప్రతి రైతు వ్యవసాయ సిబ్బం దికి సహకరించాలలి. ఖరీఫ్‌లో సాగుచేసిన ప్రతి రైతు స్థానిక రైతుభ రోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి.

– హేమసుందర్‌రెడ్డి, ఏఓ, గడివేముల

ఆర్బీకేల్లో అందుబాటులో ఎరువులు

గడివేముల: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ఆర్బీకేల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఏఓ హేమసుందర్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 20.20.0.23 స్పిక్ రూ.1,130, క్రిబ్‌కో రూ.1,200, సీఐఎల్ రూ.1,150 చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా యూరియా రూ.267, డీఏపీ రూ.1,350, ఎంఓపీ (ఐపీఎల్) రూ.1,669, 10.26.26 (ఐపీఎల్) రూ.1,436, 10.26.26 (క్రిబ్‌కో) రూ.1,462, 28.28.0 రూ.1,480, 14.35.14 రూ.1,436 రేట్లకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కావాల్సిన వారు స్థానిక ఆర్బీకేలో సంప్రదించి పేర్లను నమోదు చేసుకో వాలన్నారు.

పంట నమోదు ఉంటేనే పథకాలు

కోడుమూరు రూరల్: రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ–క్రాప్ నమోదు చేయించుకుంటేనే ఉచిత పంటల బీమా, పంట దిగుబడులకు గిట్టుబాటు ధర వంటి పథకాలు వర్తిస్తాయని కోడుమూరు ఏఓ రవిప్రకాష్ సూచించారు. సోమవారం మండలంలోని ముడుమలగుర్తి, వెంకటగిరి గ్రామాల్లో ఏఓ రవిప్రకాష్ పర్యటించి పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఏఓ మాట్లాడుతూ.. రైతు ఏ పంట సాగు చేసి ఉంటే అదే పంటను ఆర్‌బీకే సిబ్బంది ఈ– పం ట యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఉల్లి, మిరప సాగు చేసిన రైతులు ఏ సందర్భంలోనైనా పంట తొలగించాల్సి వస్తే ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకున్న తర్వాతనే తొలగించుకోవాలని సూచించారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి


మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- కొణిదేడు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

పాణ్యం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొణిదేడు గ్రామంలో గడప గడ పకు–మన ప్రభుత్వం కార్యక్రమం మాజీ సర్పంచ్ జి.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతి గడప వద్దకు వెళ్లి ఆయా కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ఏ మేర అం దాయో అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏమైనా సమ స్యలుంటే తెలియజేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ ఫలాలను నేరుగా అందజేస్తూ దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేశామ న్నారు.

గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

కొణిదేడు గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే రూ.లక్షలతో సీసీరోడ్లు, కోట్ల రూపాయాలతో ప్రభుత్వ భవనాలు, ఇన్‌ఫ్రాస్టక్చర్ కల్పించినట్లు చెప్పారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వం అమలు చేస్తున్న ఓపెన్ స్కూల్‌ను సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపా ల్‌రెడ్డి అన్నారు. ఓపెన్ స్కూల్‌కు సంబంధించి బ్రోచర్ విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సువార్తమ్మ, ఎంపీటీసీ రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్‌రెడ్డి, ఆశీర్వాదరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గుద్దేటి సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం

కర్నూలు (న్యూటౌన్): పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతిని ధులందరూ సమష్టిగా కృషి చేద్దామని కల్లూరు మం డల అధ్యక్షురాలు బోయ శారద పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవర ణలోని సమావేశ మందిరంలో కల్లూరు మండల సర్వసభ్య సమావేశాన్ని కల్లూరు మండల అధ్య క్షురాలు బోయ శారద అధ్యక్షతన నిర్వహించారు. కల్లూరు మండల ఎలక్ట్రికల్ ఏఈ (టాన్స్‌కో) లేకపో వడంతో గ్రామాల్లో విద్యుత్ సమస్యలతో సతమత మవుతున్నామని సభ్యులందరూ ముక్తకంఠంతో సభ దృష్టికి తీసుకువచ్చారు. ఏఈని నియమించేలా చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సర్వసభ్య సమావేశానికి మత్స్యశాఖ, సోషల్ వెల్ఫేర్, మైనర్ ఇరిగేషన్, హౌసింగ్ ఏఈ అధికా రులు గైర్హాజరయ్యారని, ఆయా శాఖల అధికారు లను నియమించి అభివృద్ధి కుంటుపడకుండా చూడాలని సభ్యులు కోరారు. కల్లూరు అర్బన్, కల్లూరు రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు సత్వర సేవలందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం కల్లూరు మండల అధ్యక్షురాలు మాట్లాడుతూ అం గన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు పౌష్టికా హారం సక్రమంగా పంపిణీ చేయాలని సూచిం చారు. గర్భిణులు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహార పంపిణీ విషయంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సమావేశంలో కల్లూరు జెడ్పీటీసీ ఆల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాక ర్‌రెడ్డి, వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్య క్షులు రమణారెడ్డి, శివశంకర్‌రెడ్డి, కల్లూరు ఎంపీడీఓ రమణమూర్తి, ఏఓ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కల్లూరు ఎంపీపీ బోయ శారద

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే


వర్కూరులో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కోడుమూరు రూరల్: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుం దని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. సోమవారం మండలంలోని వర్కూరు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ 'గడప గడ పకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించ డంతో పాటు ప్రజా సమస్యలను స్వయంగా తెలు సుకున్నారు. ఈ సందర్భంగా వర్కూరు ప్రజలు మాట్లాడుతూ.. తమ గ్రామంలో సీసీ రోడ్లు, మురు గునీటి కాల్వలు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరగా ఎక్కడెక్కడ పనులు చేపట్టాలో తెలుసుకుని అంచ నాలు రూపొందించి పంపాలని పీఆర్ ఏఈ గంగరా జును ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇం టింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని పరి ష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గత 70 ఏళ్లలో ఏ ప్రభుత్వం కూడా అం దించని విధంగా పార్టీలకతీతంగా అర్హతే ప్రామా ణికంగా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకా లను అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదే నన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలను చూసి ఓర్వలేక టీడీపీ నేతలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఏఓ రవిప్రకాష్, డీటీ రామాంజి నేయులు, ఏపీఓ రమాదేవి, పీఎస్ సంజీవరావు, సర్పంచ్ బాలకృష్ణ, స్థానిక నేతలు రమణారెడ్డి, అయ్యప్ప, పాపిరెడ్డి, అద్దుగల రాజశేఖరరెడ్డి, లాయర్ ప్రభాకర్, డాక్టర్ షాకీర్‌బాషా, బలరాం, రామగిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ఓర్వకల్లు : త్వరలో నిర్వహించబోయే మాదిగల మరో విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ ఆశపోగు పరమేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పొదుపు భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శ్రీనివాసులు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఆర్‌పీఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా కాశపోగు మణికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా మహేంద్రబాబు, అధికార ప్రతినిధిగా ఎల్ శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేష్, ఉపాధ్యక్షుడిగా భరత్ ఎన్నికయ్యారు. మాదిగ విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడిగా చరణ్‌కు మార్‌ను నియమించినట్లు ఆయన వెల్లడించారు.

చెరువు కట్ట ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి

గూడూరు రూరల్: కె.నాగలాపురం–పెంచికలపాడు గ్రామాల మధ్య చెరువు కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెంచికలపా డులో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. 20 ఏళ్ల కిందట కొందరు వ్యక్తులు చెరువులో పట్టాలను పొందారని, వారు చెరువులో నీరు లేని సమయంలో పంటలను పండించుకోవా ల్సిందని అయితే రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై గ్రీన్‌కో కంపెనీకి చెరువు భూములను లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ కంపెనీ వారు చెరువు కట్టను తొల గించి చదును చేసే పనులను చేపట్టారని దీంతో భవి ష్యత్ భారీ వర్షాలు వస్తే కె.నాగలాపురం, పెంచికల పాడు గ్రామాలు నీటి ముంపుకు గురి అయ్యే అవ కాశం ఉందన్నారు. జిల్లా అధికారులు విచారణ జరిపి చెరువు కట్టను తొలగించిన వారిపై, కేసులు నమోదు చేయాలని కోరారు.

భూ సమస్యలు పరిష్కరించండి

సి.బెళగల్: మండలంలోని పలు గ్రామాలకు చెం దిన రైతులు తమ భూ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ స్పందనలో అధికారులకు అర్జీలు ఇచ్చారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో మండల అధికారులు ప్రజా సమస్యల పరి ష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గుండ్రేవుల, ఇనగండ్ల, బురాన్‌దొడ్డి, సి.బెళగల్ గ్రామాలకు చెందిన రైతులు భూముల రీసర్వేలో భాగంగా తలెత్తిన సమస్యలపై తహసీ ల్దార్ శేషఫణికి అర్జీలు ఇచ్చారు. ఈఓఆర్డీ సందీప్, ఆర్‌డబ్ల్యూఎస్ గోసేనాయక్, ఎంఈఓలు జ్యోతి, ఆదాంబాష తదితరులు ఉన్నారు.

ప్రతి రైతు భూహక్కు పొందాలి

గూడూరు రూరల్: ప్రతి రైతుకు శాశ్వత భూహక్కు కల్పించేందుకు ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తహ సీల్దార్ శివశంకర్‌నాయక్ పేర్కొన్నారు. పొన్నక ల్‌లో సోమవారం రీసర్వేపై ఆయన సమీక్ష నిర్వ హించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యలకు రీసర్వే ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. రీసర్వేకు రైతులు సహకరించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి


వెంకటగిరిలో మంచినీటి పథకానికి పూజలు నిర్వహిస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

కోడుమూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాం లోనే గామాలు అభివృద్ధి బాటలో పయనిస్తు న్నాయని కుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెంకటగిరి గ్రామంలో రూ.15 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మం చినీటి పైపులైన్, 200 కుళాయిలను హర్షవర్ధన్ రెడ్డి, ఎంపీపీ గాడి రూతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారె డ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను నిర్మించి సుపరిపాలన అందజేస్తోందన్నారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి ముంగిటకు చేరుతుండడంతో ప్రజలం తా సంతోషంగా జీవిస్తున్నారన్నారు. అంతకు ముందు వెంకటగిరి గ్రామా నికి విచ్చేసిన కుడా చైర్మన్‌కు వైఎస్సార్‌సీపీ నేత గోపాల్‌రెడ్డి ఆధ్వర్యం లో గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటగిరి గిడ్డాంజనేయ స్వామికి కోట్ల హర్ష, నేతలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆల య చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు తిమ్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఈశ్వరరెడ్డి, ప్రవీణ్‌కుమార్, రవి కుమార్‌రెడ్డి, పాలగిడ్డయ్య, రమేష్‌నాయుడు, వెం కటశివుడు, నాగేశ్వరరావు, గిరిబాబు, డీలర్‌రాముడు తదితరులు పాల్గొన్నారు.

రమణీయం.. రథోత్సవం


పోలకల్‌లో స్వామివారి రథోత్సవం

సి.బెళగల్: సద్గురు శ్రీ శింగరయ్య స్వామి వారి రథోత్సవం సోమవారం కనులపండువగా సాగిం ది. మండలంలోని పోలకల్ గ్రామంలో స్వాముల వారి జయంతి ఉత్సవాలను భక్తులు వైభవంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం మహా రథోత్సవంను పీఠాధిపతులు రాజరత్నం శెట్టి ఆధ్వర్యంలో చేపట్టారు. పీఠాధిపతి ఇంటి నుంచి మొదలైన కుంబంకాగు ఊరేగింపు మేళతాలలతో సంబరంగా ఆలయంకు చేరుకుంది. హోమం అనంతరం స్వామి వారి ఉత్సవమూర్తిని రథంపై ఉంచి భక్తులు గోవిందనామ స్మరణతో రథాన్నిలాగారు. వివిధ ప్రాంతాల భక్తులు పెద్దె త్తున పాల్గొన్నారు. ప్రత్యేక పూజలతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు అన్న దానం ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘనట నలు జరుగకుండా సి.బెళగల్ ఎస్‌ఐ పీరయ్య పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

23న ఫ్యాప్టో ధర్నా

గడివేముల: విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ విజయవాడలోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేప డుతున్న 12 గంటల ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు నగిరి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యా యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్ర మంలో ఫ్యాప్టో నాయకులు రాంపుల్లారెడ్డి, మారెన్న, ప్రతాపరెడ్డి , శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి రసాయనాలు వాడొద్దు


మాట్లాడుతున్న డీఆర్‌సీ ఏఓ నాగసరోజమ్మ

కోడుమూరు రూరల్: రైతులు సాగు చేసిన పం టలకు విచక్షణారహితంగా పురుగు మందులు వాడరాదని డీఆర్‌సీ ఏఓ నాగసరోజమ్మ సూచిం చారు. సోమవారం మండలంలోని ప్యాలకుర్తి రైతు భరోసా కేంద్రంలో ఏఓ రవిప్రకాష్ ఆధ్వర్యంలో పంటల సాగు, పురుగు మందులు, ఎరువుల వాడ కంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఓ నాగసరోజమ్మ మాట్లాడుతూ పురుగు మందులు, ఎరువులు మోతాదుకు మించి వాడడం వల్ల రైతులకు పెట్టు బడి పెరుగుతుందని, అవసరమైన మేర ఉప యోగించి పెట్టుబడులను తగ్గించుకోవాలన్నారు. పంటలకు సోకే తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసా యాధికారులను సంప్రదించి మందులను ఉపయో గించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోని పుస్తకా లను చదివి కొత్త రకమైన వంగడాలు, సాంకేతిక తను పెంపొందించుకోవాలని సూచించారు. ఏఈఓ రమాదేవి, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై కొరడా


దాడులు నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బంది

కోడుమూరు రూరల్: ప్రభుత్వ నిబంధనలు అతిక్ర మించి ఎవరైనా నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరి మానా తప్పదని కోడుమూరు మేజర్ గ్రామ పం చాయతీ ఈఓ అజయ్‌భాస్కర్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని కూరగాయలు, పండ్ల దుకాణాలు, హోటళ్లు, కిరాణ దుకాణాలపై పం చాయతీ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, వ్యాపారస్తులకు జరిమానాలు విధించారు. ఈ సం దర్భంగా ఈఓ మాట్లాడుతూ.. మేజర్ గ్రామ పం చాయతీ పరిధిలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధిం చడం జరిగిందని, ఎవరైనా నిబంధనలు అతిక్ర మిస్తే రూ.వెయ్యి నుంచి రూ.10 వేల దాకా జరి మానా విధిస్తామన్నారు. ప్లాస్టిక్ స్థానంలో పర్యావర ణానికి హాని కలిగించని జూట్ బ్యాగులు, బట్ట సం చులను వాడాలని ఈఓ సూచించారు. శానిటరీ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

సచివాలయానికి బోర్డు ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని 38వ వార్డు మునగాలపాడులో సచివాలయానికి ఊరు, పేరు బోర్డు ఎక్కడా కనిపించక పోవడంపై జూన్ 22వ తేదీన 'సాక్షి' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన నగర పాలక సంస్థ అధికారులు సచివాలయానికి బోర్డు ఏర్పాటు చేయడంతో మున గాలపాడు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


సచివాలయానికి బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం